# నేల మీది నక్షత్రం

**... శ్రీనాదేవి ...**

**అప్పుడప్పుడు నాకు గొప్ప వేదాంతం వచ్చేస్తుంది.**

**ఏఁవిఁటీ వెధవ జీవితం?**

**దీని అర్థం ఏఁవిఁటీ?**

**మనం మామూలుగా బతకడంలేదు. బతుకుతో బిజినెస్ చేస్తున్నాం.**

మనం విధిచేతిలో కీలుబొమ్మలం అనేవారు.

ఇప్పుడు డబ్బుచేతిలో కీలుబొమ్మలం.

గారడీవాడు కోతిని ఆడించినట్టు, డబ్బు మనల్ని ఆడిస్తోంది.

ఈ జీవితపు పరుగుపందెంతో గెలుపు ఎప్పుడూ డబ్బుదే.

నా వేదంతధోరణి ఎంతసేపు సాగేదో కానీ ఇంతలో భూకంపంలా వార్నింగు లేకుండా వచ్చాడు భాస్కరం.

"అకాలవర్షంలా అకాల రాకేవిఁట్రా?" అన్నాను.

వాడు ముందు ఒక చిరునవ్వు నవ్వాడు. తరువాత తాపీగా సోఫాలో పుస్తకాలు వగైరాలు తీసి టేబిలుమీద పెట్టాడు. నిదానంగా సోఫాలో కూర్చున్నాడు. రెండుకాళ్లూ ఎదురుగా ఉన్న బల్లమీద పెట్టాడు.

"మాట్లాడవేం?" అన్నాను.

"నీకన్నీ తొందరే. చెప్పేవరకు ఆగవు. ఏవుందీ? వచ్చి పదిహేను రోజులైంది. కథేవిఁటంటే అమ్మ, నాన్న ఓ అరడజను అమ్మాయిల్ని సెలెక్టు చేసి వుంచారు. కానీ ఎందుకో నాకు ఎవరూ నచ్చలేదు. ఇటు చూస్తే నా సెలవు అయిపోతోంది. పోనీ మరో పదిరోజులు పొడిగిద్దావంటే మూఢం వస్తుందిట. మూఢాచారం వీళ్లూనూ! ఔనారే, మనం చదువుకునే రోజుల్లో అంతమంది అందమైన అమ్మాయిలుండేవారు. ఇప్పుడు ఎవరూ లేరేవిట్రా?" అన్నాడు దీనంగా.

"వాళ్లంతా పెళ్లి చేసుకుని లేచిపోయేర్లే!" అన్నాను నవ్వి.

"కుళ్లు జోకులెయ్యకు. ఈ ట్రిప్ వేస్ట్ అయిపోతే మళ్లీ రావాలి. గాజులబేరం భోజనానికి సరి అన్నట్టు ఆర్జించిందంతా ఈ ట్రిప్పులకే అయిపోతోంది. కానీ గమ్మత్తు చూడు, అనుకోకుండా ఒకమ్మాయి అకస్మాత్తుగా తగిలింది. అ అమ్మాయి కూడా నాలాగే పెళ్లికోసవేఁ వచ్చిందిట. మొత్తానికి సెటిలైపోయిం ది. అందుకే అంటారు మన పెద్దవాళ్లు - కళ్యాణమొచ్చినా, కక్కొచ్చినా ఆగదని!" అన్నాడు కాళ్లు ఊపుతూ.

"అదంతా డబ్బు మనిషిని లొంగతీసుకోని కాలంలో, మెడిసిన్ ఎడ్వాన్స్‌కాని కాలంలో. ఇప్పుడు అనుకున్న డబ్బు ఇవ్వకపోతే పెళ్లి ఆగిపోతుంది. సిక్విల్ కానీ, ఎవిల్‌గానీ ఇంజెక్షనిస్తే కక్కు ఆగి పోతుంది. నా ఉద్దేశంలో పెళ్లి ఒక ఏక్సిడెంట్!" అన్నాను నవ్వుతూ.

వాడు ఫీలవలేదు.

"నీ కవిత్వం కాసేపు ఆపు. ఎల్లుండే పెళ్లి. ఈ ఊర్లోనే. ఈ రెండ్రోజులూ నువ్వు నా కేరాఫ్. విన్నావా?" అన్నాడు.

విన్నాను. నాకేం చెవుఁడు లేదు.

"వెన్యూ ఎక్కడ?" అడిగాను సెలవు గురించి ఆలోచిస్తూ. నా పెళ్లికైనా ముహూర్తానికి మాత్రమే సెలవిచ్చే మా బాస్ రెండ్రోజులు సెలవు ఇస్తాడా? ఇవ్వడు గాక ఇవ్వడు. సిక్ చెయ్యాలి. చేస్తాను. కానీ సినిమాలో చూపించినట్టు నా ఖర్మకాలి మా బాస్ అమ్మాయి తరపున పెళ్లికి వస్తే?

"వెన్యూ ఎక్కడన్నావ్?" అన్నాను పరధ్యానంగా.

"నేనేం అన్లేదు. నువ్వే సమాధిలోకి వెళ్లిపోయావు!" అని కళ్యాణమండపం పేరు చెప్పాడు.

నేను తుళ్లిపడ్డాను. దానికి అద్దె పాతికవేలు పైన.

"ఎంత అయితే నాకేంరా! అదంతా మా మావఁ వ్యవహారం. పెళ్లికి పొలిటీషియన్లు, సినిమా వాళ్లు వగైరా వస్తారుట. మా మావఁకి కనెక్షన్లు బాగానే ఉన్నాయిలే. అంచేత వాళ్లకి తగినట్టు చెయ్యాలి కదా!" అన్నాడు.

శెభాష్! పెళ్లికి వచ్చే వాళ్ల తాహతునిబట్టి మనం తీసుకుంటావాఁ? అంటే మామూలు మండపంలోచేస్తే ఈ సదరు గొప్పవాళ్లు రారా?

ఆ మాటేఅన్నాను వాడితో - "గదనిబట్టి భీముడా? భీముడి బట్టి గదా?" అని.

"ఒరే! ప్లీజ్, నన్నిలా తినెయ్యకురా! ఈ థియరీలన్నీ వినీవినీ విసుగెత్తి పోయింది. ఏదో నన్నిలా ఒదిలెయ్!" అన్నాడు దణ్ణం పెడుతూ.

వదిలేద్దాఁవనే అనుకున్నాను. కానీ, "మొత్తానికి ఇంక అస్తమానూ ఈ పెళ్లికోసం రానక్కర్లేదు!" అన్న వాడిమాటకి మళ్లీ రేగాను.

"అంటే, నువ్వు ఇన్నాళ్లు వస్తున్నది మీ అమ్మ, నాన్నని చూడ్డానిక్కాదన్న మాట! ఏం మను షులురా? మీకు అమ్మా, నాన్న కంటే డబ్బే ముఖ్యం. అది నీ తప్పు కాదులే. డబ్బురా! డబ్బు! తాచుపాము కుడితే బతకొచ్చు కానీ, డబ్బు కుడితే మరి తిరుగులేదు!" అన్నాను చిరాగ్గా.

కానీ వాడికేం కోపం రాలేదు సరికదా, చిన్నపిల్లాణ్ని చూసినట్టు చూసి, "నువ్వేం మారలేదురా, అబ్బీ! అందరం చిన్నప్పుడు నీలా కబుర్లు చెప్పినవాళ్లమే. కానీ జీవితంలో ప్రవేశించాక అవన్నీ భ్రమలని తేలిపోయింది. కానీ నువ్వింకా ఆ భ్రమలోనే ఉన్నావు. అన్నట్టు ఆ అమ్మాయి గ్రీన్‌కార్డ్ హోల్డర్!" అన్నాడు బోధపరుస్తున్నట్టు.

"నువ్వింక రాదల్చుకోలేదన్నమాట!"

"ఎందుకూ రావటం? ఏవుందిక్కడ?" అన్నాడు టేబిలుమీద పుస్తకాలు సర్దుతూ.

"ఇక్కడ లేనిదేవిఁటీ? డబ్బిస్తే అక్కడున్నవన్నీ ఇక్కడా ఉన్నాయి!" అన్నాను కోపంగా.

భళ్లున నవ్వాడు.

ఆ నవ్వుకి టేబిలుమీద పేపరు ఎగిరిపోయింది. టేబిలుకింద పడుకున్న కుక్కపిల్ల గదిలోకి పారిపోయింది.

"అదే ... డబ్బే లేదు!" అన్నాడు గొప్ప సత్యం చెప్తున్నట్లు.

నేనేం మాట్లాడలేదు. వీడు చదివిన బోడి బియస్సీకి, అదైనా వాయిదాల పద్ధతి, అమెరికా వెళ్లిపోవాలన్న కోరిక మాత్రం తెగ ఉండేది. కోరిక తప్ప కృషి లేదు. ఇక్కడ చెల్లలేదు. ఎవరో ఫ్రెండ్ తోకపట్టుకుని ఎగిరిపోయాడు. అక్కడ కప్పులే కడి గాడో, రోడ్లే తుడిచాడో మనకి తెలీదు. కాకపోతే అక్కడ డిగ్నిటీ ఆఫ్ లేబర్. ఇక్కడ పరువు తక్కువ. ఎందులోనో పి.హెచ్‌డి. చేశాడు. దానిదే వుంది? అక్కడ పిడకలు చెయ్యటంలో కూడా పి.హెచ్‌డి. చెయ్యొచ్చు. కొన్నాళ్లు ఆటోమొబైల్ వర్క్‌షాప్ పెట్టాడు. ఇక్కడ గారేజి అంటారు. మరి

కొన్నాళ్లు డిపార్ట్‌మెంటల్ స్టోర్ పెట్టాడు. ఇక్కడ కిరాణాషాపంటాడు. బాగానే ఆర్జించాడు. ఇక్కడ ఎలాగైనా బతగ్గలం అన్న ధైర్యం ఉంటే మాత్రం అమెరికా వెళ్ల టం అనవసరం అన్నాడు ఆ మధ్య ఒకాయన. అది ముమ్మాటికీ నిజం అనిపిస్తోంది నాకు.


పక్కింట్లో పరమాన్నం తినేకంటే మన ఇంట్లో చారు అన్నం తినటం మంచిదని నా అభిప్రాయం. కానీ నా అభిప్రాయం ఎవడిక్కావాలి?

"ఏవిట్రా? వెధవఆలోచనలు మాని, లే! లే! మన అభిప్రాయాలు ఎప్పుడూ చుక్కెదురే. అలా పోయి ఏదైనా మంచిహోటల్లో భోంచేసి, కాసేపు హాయిగా తిరిగొద్దాం!" అన్నాడు లేస్తూ.

ఇంక తప్పదు.

కార్లో వెళ్తున్నంతసేపూ అమెరికా లైఫ్ గురించి చెప్తూనే ఉన్నాడు. ఇండియాని తిడుతూనే ఉన్నాడు.

"ఏవిట్రా ఇవి? రోడ్లేనా? ఛీ! ఛీ! ఒక్కడికీ ట్రాఫిక్ సెన్స్ లేదు. షిట్! (ఈ మాటకి అర్థం నాకు తెలీదు. కానీ అమెరికా వెళ్లివచ్చిన ప్రతివాడూ వాడతాడు) ఈ దేశం ఇంక




బాగుపడదురా. అబ్బీ! అసలా సిగ్నల్స్ ఎందుకున్నట్టు? పోలీసులు ఆడుకోవడానికా? నాకందుకే రావాలంటే భయం ...!"

అలా తిడుతూనే ఉన్నాడు.

టిపికల్ నియోరిచ్ మెంటాలిటీ.

ఇదే రోడ్లమీద వాడు సిగ్నల్ లేకపోయినా ఝామ్మని వెళ్లిపోయి పోలీసులకి ఎన్నిసార్లు ఫైను కట్టాడో! ప్రతివాడు గతం మరిచిపోతాడు.

సిగ్నల్ ఆగిపోయింది.

మేమూ ఆగాం.

వెనక, ముందు, పక్కన, ఎటు చూసినా కార్లు, లారీలు, బస్సులు, వీటి మధ్య తప్పిపోయిన కుక్కపిల్లలా ఒకమ్మాయి అటు ఇటు తిరుగుతోంది.

## ఇంక్ పెన్ను

ఎన్నో ప్రయత్నాలు చేసిన మీదట 1656 నాటికి ఇంక్ పెన్ వెలుగులోకి వచ్చింది. సామ్యూల్ పెపిన్ సుప్రసిద్ధ డైరీని 1663లో రాశారు. నిబ్‌పైన గల ట్యూబ్‌లో ఇంక్‌ను నింపి అది కాగితంపైకి వచ్చేలా చేశారు. 1809లో జోసెఫ్ బ్రామ్‌మీ దీన్ని మరికొంత మెరుగుపరిచాడు. ఈ పెన్‌తోనూ కొన్ని సమస్యలు వచ్చాయి. ల్యూలిస్ వాటర్-మాన్ తన క్లయింట్‌కు ఇన్స్యూరెన్స్ పాలసీ రాయడానికి ఫౌంటెన్‌పెన్ వాడాడు. 1884లో ఆయన తొలి ప్రయోగాత్మక ఫౌంటెన్‌పెన్‌ను తయారుచేశాడు. ఇప్పటి పెన్నుకన్నా ఇది చాలా భిన్నంగా ఉండేది. కాలక్రమేణా అది కాస్తా ఈనాటి రూపానికి మారింది.

-పి.ఎమ్. సుందరరావు

పదేళ్లుంటాయి.

నాటిన తరువాత చెయ్యి కడుక్కున్న నీళ్లు తప్ప, మరింక చెమ్చాడు నీళ్లు కూడా ఎరగని వాడి పోయిన మొక్కలా ఉంది.

చిరిగిన గౌను, పుట్టిన తరువాత నూనె ఎరగని జుత్తు.

చంకన మరో చిన్నపిల్ల. ఆ పిల్ల పుట్టినది పుట్టినట్టు ఉంది.

పుట్టిన దగ్గర్నుంచి ఏడిచి ఏడిచి మరింక ఏడవ లేక సొమ్మసిల్లిపోయినట్టు వుంది.

ఒక చేతిలో ఆ చిన్నపిల్ల, రెండోచేతిలో ఒక డబ్బా.

కారు దగ్గరకొచ్చి నిల్చుంది.

సడెన్‌గా సిగ్నలిస్తే ఆ పిల్ల దేనికిందైనా పడిపోతుందో, ఏవిటో? భగవాన్!

గబుక్కున జేబులో చెయ్యిపెట్టాను. రూపాయి తగిలింది. తీసి డబ్బాలో వేశాను.

డబ్బాతోనే దణ్ణంపెట్టి వెళ్లిపోయింది.

"ఛీఛీ! అలా పిల్లని రోడ్డుమీద వదిలివెయ్యడానికి ఆ తల్లికి బుద్ధి ఉండొద్దూ?" విసుక్కున్నాడు భాస్కర్.

"లేమికి ఏదీ ఉండదు!" అన్నాను సీరియస్‌గా.

సిగ్నల్ ఇచ్చారు.

మా ముందున్న ఆటో స్టార్ట్ కాలేదు.

హారన్ అదేపనిగా కొడుతున్నాడు భాస్కర్.

వాడి తెలివి తక్కువకి నవ్వొచ్చింది.

"రాస్కెల్! ఎప్పటికీ కదలడేం?" విసుక్కున్నాడు.

"ఇంజన్‌స్టార్ట్ కాకపోతే వాడేం చేస్తాడు?" అన్నాను.

వాడికి అసహనం పెరిగిపోతోంది.

"ఈ రెండునిమిషాలకి ఇంజను ఆపడం ఎందుకు?" విసుక్కున్నాడు.

"పెట్రోలుకోసం. మేము పొదుపు చెయ్యాల్సింది డబ్బు కాదు. పెట్రోలు, మంచినీళ్లు!" అన్నాను.

హమ్మయ్య, ఆటో కదిలింది.

సిగ్నల్ మారుతోంది.

మావాడు స్పీడుగా లాగించేశాడు.

"నీకింకా ఆ కమ్యూనిస్టు కబుర్లు పోలేదు" అన్నాడు రోడ్డువేపే చూస్తూ.

"పోవు" అన్నాను.

"నువ్వీ జన్మకి బాగుపడవు!" అన్నాడు శపిస్తున్నట్టు.

"నువ్వనుకున్న బాగు నాకక్కర్లేదు!" అన్నాను.

మొత్తానికి హోటల్ చేరాం.

ఆ హోటల్ ఈ మధ్యనే కట్టారుట.

ఆకాశంలోంచి చూస్తే ఎవరో రాజులు కట్టినకోటలా ఉంది.

గేటు నుండి హోటల్ మెట్లవరకు రోడ్డుకి ఇటు, అటు ఉన్న పువ్వులమొక్కలు, వచ్చిన వాళ్లని ఆహ్వానించడానికి బొకేలు పట్టుకుని నిల్చున్న కన్నెపిల్లల్లా ఉన్నాయి.

కాంపౌండులో ఉన్న పెద్దపెద్ద చెట్లు రాజుగారి కోటకి కాపలా కాస్తున్న సిపాయిల్లా ఉన్నాయి. కారు ఆగగానే సిపాయిలా ఉన్న వాడొకడు వచ్చి కారు తలుపు తీశాడు.

డబ్బున్నవాళ్లు కారుతలుపు తీసుకోరు. ఎవరైనా వచ్చి తియ్యాలి. అరిస్టోక్రసీ లక్షణం.

నేను మాత్రం రెండోవైపు దిగేశాను.

పాలరాతి మెట్లు.

నడిస్తే మాసిపోతాయేమో!

లాంజ్‌లో ఖరీదైన బట్టల్తో, ఖరీదైన నవ్వుతో ఉన్న అమ్మాయి విష్ చేసింది.

హోటళ్లలోను, ఆఫీసుల్లోను రిసెప్షన్లో అమ్మాయిలే ఉంటారు మరి.

లోపలకెళ్లాం.

నేలంతా బ్లాక్ గ్రానైట్. నూనె ఒంపినట్టు మెరుస్తోంది. అందులో చూసి తలదువ్వుకోవచ్చు. కాలు జారిపోతుందో ఏవిటో!

పైన అంతా కన్సీల్డ్ లైటింగు.

డిమ్‌బల్బులు మబ్బులో ఉన్న నక్షత్రాల్లా మినుకుమినుకు మంటున్నాయి.

ఆ బల్బుల నీడలు గ్రానైట్ మీదపడి నేలని రాలిన నక్షత్రాల్లా ఉన్నాయి.

తొక్కేస్తానేమోనన్న భ్రమ.

అప్పుడే నాకు కృష్ణశాస్త్రి రాసిన 'ఆకాశాన ఆ మణిదీపాలే ముత్తైదువ లుంచారో, ఈ కోనేట ఈ చిరుదివ్వెలు చూసి చుక్కలనుకున్నారో!' అన్న పాట గుర్తొచ్చింది.

హాల్లో వున్న ఫౌంటెన్ దగ్గర ఓ పాలరాతి అమ్మాయి స్నానం చేస్తోంది.

ఫౌంటెన్ చుట్టూ ఉన్న బండరాళ్లు, ప్లాస్టిక్ మొక్కలు.

ఏదో పాట ఫాస్ట్‌బీట్‌లో వినిపిస్తోంది.

భాష అర్థం కాలేదు.

ఓ టేబిలు దగ్గర కూర్చున్నాం.

ఒంటిమీద ఇస్త్రీ చేసినంత ట్రిమ్ యూనిఫారం వేసుకున్న వెయిటర్ వచ్చి మా దగ్గర నిల్చున్నాడు. లైట్లు ఎంత డిమ్‌గా ఉన్నాయంటే పరాగ్గా ఉంటే పక్కవాడి ప్లేట్లోది తినేస్తాం.

చుట్టూ చూశాను.

ఎదురుగా పాతికేళ్ల అబ్బాయి. ఇరవైఏళ్ల అమ్మాయి. ఆ అమ్మాయి తల అతని భుజంమీద ఉంది.

నవ్వుతూ తింటున్నారు.

తింటూ నవ్వుతున్నారు.

మధ్య మధ్య ఆ అబ్బాయి అమ్మాయి బుగ్గ గిల్లుతున్నాడు.

'ప్రేమా తురాణాం న భయం న లజ్జ!'

పక్క టేబిలు దగ్గర రెండుసూట్లు వ్యవహారం మాట్లాడుకుంటున్నాయి.

"ఇది కట్టడానికి ఎంత ఖర్చుఅయిందో?" అన్నాను మెనూకార్డు తీస్తూ.

"మళ్లీ మొదలెట్టాడా?" అని నాతో అని, "ముందు రెండు సూప్ తీసుకునిరా!" అన్నాడు వెయిటర్‌తో.

"అబ్బే, ఏం లేదు. కొన్ని వందలకోట్లు అయుంటుంది. ఇది కేవలం డబ్బుగలవాళ్లు, డబ్బుగలవాళ్లకోసం కట్టినది. శ్రీశ్రీ చెప్పినట్టు డబ్బు డబ్బుని ప్రేమిస్తుంది. ఇదే డబ్బులో ఒక పది మిడిల్‌క్లాస్‌కి పనికొచ్చే హోటళ్లు కడితే ఎంత బాగుంటుంది?" అన్నాను.

"ఒరే బాబూ! నా సరదా పాడుచెయ్యకురా! నా కోసం భరించు!" బతిమాలాడు వాడు.

ఔన్నిజమే. వాడి సరదాని పాడుచేసే హక్కు నాకు లేదు.

ఎదురుగా ఉన్న లవర్స్ లేచారు.

వెంటనే ఓ పదిపన్నెండేళ్ల కుర్రాడు గబగబా వచ్చి పెద్ద బేసిన్లోకి ఆ ప్లేట్లు వేశాడు.

నిజానికి ఆ ప్లేట్లలో ఏదీ వాళ్లు తినలేదు. ఒక్క క్షణం ... ఒక్క క్షణం ...

ఆ ప్లేట్లు తీస్తున్నప్పుడు వాడి కళ్లలోని భావం శ్రీశ్రీ కనక చూస్తే గుండె నీరయ్యే పద్యం రాసేవాడు.

రా.వి. శాస్త్రిగారు చూస్తే కడుపు చెరువైపోయే కథ రాసేవారు.

నేను శ్రీశ్రీని కాను.

రా.వి. శాస్త్రిని కాను.

అంచేత వాడి భావం చదవగలిగానే కానీ రాసే భాష నా దగ్గర లేదు.

వచ్చినవాళ్లు కావాలనుకుంటే ఆ మిగిలినవి పాక్ చేయించి కుక్కలకి తీసుకెళ్తారు. కానీ సర్వర్లు, క్లీనర్లు మాత్రం తియ్యరు.

అది ఆ హోటల్‌కి అవమానం.

సూప్ వచ్చింది రెండు బౌల్స్‌లో.

అందులో చిన్న బ్రెడ్‌ముక్కలు చచ్చిపోయిన చేపపిల్లలా తేల్తున్నాయి.

పక్కప్లేట్లో నాలుగు అప్పడాలు ఉన్నాయి.

"దీన్ని మనం సూప్ అంటాం. అది కప్పు. దీన్ని 'ఎపిటైజర్' అంటారు. ఇది తాగితే ఆకలి వేస్తుంది!" అన్నాడు భాస్కర్ సూప్ సిప్ చేస్తూ.

నాకు నవ్వాగలేదు.

నా నవ్వుకి రెండు అప్పడాలు ఎగిరి పక్కవాడి ప్లేట్లో పడ్డాయి.

అతనికి సారీ చెప్పి వాటిని తీశాడు భాస్కర్.

"ఏమిటా వెధవ నవ్వు?" అన్నాడు కోపంగా.

"లేకపోతే ఏమిట్రా? ఆకలికి సూప్ తాగి, తర్వాత అన్నం తింటావా? అంతకంటే ఆకలేసినప్పుడే అన్నం తింటేపోదా? దాన్ని మనం కొనుక్కోవాలా?" అన్నాను నవ్వు ఆపి.

ఇంతలో భోజనం వచ్చింది.

దాని ఖరీదు తల్చుకుంటే నాకు తినాలనిపించలేదు.

ఈ హోటళ్లలో పారేసేతిండితో ఒక చిన్నగ్రామం బతకొచ్చు. ఇవన్నీ నేషనల్ వేస్ట్.

ఎలాగో తిన్నాననిపించాను. ఇంకా చాలా మిగిలిపోయాయి. అవి కుక్కకి పాక్ చెయ్యమన్నాను.

కార్లో వాడేదో పెళ్లి కబుర్లు చెప్తూనే ఉన్నాడు. నేను వింటున్నానే కానీ, కళ్లు రోడ్డు వెతుకుతున్నాయి. ఆ పిల్ల కనిపిస్తే బావుణ్ను. ఇంత రాత్రివేళ ఇంకా రోడ్డుమీద ఎందుకుంటుంది?

ఉంది!

"కారాపు!" అరిచాను.

తుళ్లిపడి ఆపాడు భాస్కర్.

ఆ అమ్మాయి ఆ చిన్నపిల్లని పేవ్‌మెంట్‌మీద పడుకోపెట్టి పక్కన కూర్చుంది.

నేను కారు దిగి ఆ అమ్మాయి దగ్గరకి వెళ్లాను.

"ఇంటికెళ్లలేదా?" అడిగాను.

"ఇల్లు లేదు" అంది నెమ్మదిగా.

"అమ్మ, నాన్న ...."

"నచ్చిపోనారు!" అంది బిక్కమొహంతో.

ఒక్క నిముషం నిశ్శబ్దం.

నెమ్మదిగా ఆ పాకెట్ ఆ అమ్మాయికిచ్చాను.

ఆ అమ్మాయి మొహంలో వెలుగు జన్మలో మరిచిపోలేను.

అది చాలు ఈ జన్మకి! ■


సింగిల్ బెడ్ రూం ఫ్లాట్ రూ. 81,000/- లు ❖ డబుల్ బెడ్ రూం ఫ్లాట్ రూ. 1 లక్ష కే


**నమ్మికకు నాణ్యతకు మరో పేరు - జనప్రియ నిర్మాణాల తీరు**

ఒక పుష్కరం నుండి, మధ్య తరగతి వారికి ఆశ్రయమే ఆశయంగా, జంటనగరాలలో వివిధ ప్రాంతాల్లో దాదాపు 6000 ఫ్లాట్లు నిర్మించి, మరో 4000 ఫ్లాట్లు నిర్మాణానికి పునాది వేస్తూ, మధ్య తరగతి వారిని సొంత ఇంటి వారిని చేస్తూ, గృహనిర్మాణ రంగంలో నాణ్యతకు, నమ్మికకు ప్రతీకగా నిలచి, మేనేజిమెంట్, ప్లానింగ్, డిజైనింగ్, ఎక్సిక్యూషన్, మార్కెటింగు విభాగాలన్ని ప్రతిభావంతులైన ఇంజనీర్లచే నిర్వహింప బడుతూ, సొంత సిమెంట్, బ్రిక్స్, ఫ్లోరింగ్ టైల్స్, బిల్డింగ్ మెటీరిల్స్ కలగి వున్న ఏకైక సంస్థ జనప్రియ ఇంజనీర్స్ సిండికేటు, నేడు, ప్రవేటు, ప్రభుత్వ ఉద్యోగస్థులకే కాక, వ్యాపారస్థులకు, చిన్న పరిశ్రమలలో పని చేయు ఉద్యోగస్థులకు, వ్యవసాయదారులకు సైతం గృహావసతి కల్పించు **OWN YOUR HOUSE (OYH)** స్కీమును ప్రప్రథమంగా ప్రవేశ పెట్టి, స్వాతంత్ర్య స్వర్ణోత్సవ సంవత్సరాన, అందిస్తున్న అపూర్వ సువర్ణకానుక

# జనప్రియ మహానగర్

డి.ఆర్.డి.యల్. మిధానికి దగ్గర, 'కోటి' కి కేవలము 12 కి.మీ. **3600 FLATS**

*For Demand Survey*



**HIGHLIGHTS**

- Free from pollution.
- All flats are as per Vaastu
- Suroundeed by well laid, wide Tar Roads
- Frequent city buses from Koti (12C, 102M, 102R & 103)
- All flats are well ventilated & ducts free
- Project is located nearer to well developed Townshipslike DRDO & Midhani

**COMMON FACILITIES**

● A Multipurpose Shopping Complex ● Provision for School & Hospital ● Space for Community Hall, Gym & Indoor Games ● Recreational facilities like Ladies & Gents Clubs ● Cable T.V. by Maha Vision ● A well developed play ground for children ● A Telephone Club for those who don't possess own telephones

**MAHANAGAR BRANCH OFFICE**
# 113, Vinay Nagar Shopping Complex, Santhosh Nagar 'X' Road. ✆ : 4534585

**CONTACT AT CORPORATE OFFICE**
N. Nandanandan Reddy B.Tech (Civil), General Manager, ✆ : 3222666 3222999

ఈ రేట్లు ఉగాది వరకే పరిమితం



K. RAVINDER REDDY
B.Tech (Civil), MIE, MIGS
Chairman & Managing Director

CITIZEN ADS

*Engineers who know housing better*

**ENGINEERS SYNDICATE (INDIA) PVT.LTD.**

(Promoted by Janapriya Engineers Syndicate)

Corporate Office : Janapriya House 3-6-115/A, Himayathnagar, Hyd.-29. ✆ : 3222999 3222666, 3220209, 230202, Fax : 040-3227515

Administrative Office : # 453 13th Cross Wilson Garden Bangalore ✆ : 2271381 Fax : 080-22'06131

Branch Offices : Janapriya Quarters Mohan Nagar, ✆ : 4040448 Janapriya Township Nacharam, ✆ : 7154141 Janapriya Apartments Miyapur, ✆ : 3045544

**TEAM OF ENGINEERS - DREAM OF MASSES**